

బివిడి ప్రసాదరావు



# పెళ్ళిళ్ళ కథలు

# పెళ్ళిళ్ళు కథలు క్రమము



నా పెళ్ళి
పెళ్ళి
రిఫ్లెక్టర్
ఓ మంచము కథ
బంధము
కానుక


రచయిత

**బివిడి ప్రసాదరావు**

Copyright © by

**B.V.D. Prasada Rao**

**(prao.bvd@gmail.com)**

All rights reserved.

-(oOo)-

**This eBook**

**published & distributed by**

**Online Book Store**

**Kinige**

**Digital Technologies Pvt. Ltd.**

**www.kinige.com**

***

# నా పెళ్ళి

## (ప్రియదత్త వార పత్రిక)

## (8-1-2003)

అది స్త్రీల కౌంటర్.

దాని ముందున్న క్యూలో నేను ఉన్నాను.

క్యూ చాలా పొడుగ్గా ఉంది.

"హెలో"

అటు చూశాను.

"మీవి రెండు టిక్కెట్లా?" - ఎవరో ఆమె నన్ను అడిగింది.

"ఒక్కటే" -  నేను చెప్పాను.

"నా కొకటి తీసి పెట్టరూ" ఆమె డబ్బులందిస్తూ చెప్పింది.

అప్రయత్నంగానే ఆ డబ్బులందుకున్నాను.

ఈ సినిమా హాలు వారు ఒక మనిషికి రెండు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు!

ఆమె నా తర్వాత వారిని వాకబు చేస్తోంది - మరొక టిక్కెట్టు కొరకు అభ్యర్థిస్తోంది.

క్యూ నడుస్తోంది. క్యూలో నేనూ కదులుతున్నాను.

సినిమా ఈ మధ్య విడుదలైంది. 'బాగుంది' అనిపించుకుంది.

ప్రతి టిక్కెట్ కౌంటర్ వద్ద క్యూలు బారుగా ఉన్నాయి.

ఎటు చూసినా గోలగోలగా ఉంది.

నా వంతు రాగానే రెండు టిక్కెట్లు తీసుకున్నాను.

ఆమె గేటుకు దగ్గరలోనే నిలబడి ఉంది. ఆమె ప్రక్కన మరొకామె కూడా ఉంది.

టిక్కెట్లు, మిగిలిన డబ్బులు ఆమెకు అందించాను.

టిక్కెట్లు చూసి, "ఒక్క క్షణమాగుతారా" అంది ఆమె.

ఆగిపోయాను.

కొద్ది సేపటికి మరొకరు వచ్చి, ఆమెకు ఒక టిక్కెట్టు, చిల్లర అందించారు.

వారికీ 'థాంక్స్' చెప్పి, నాతో అంది ఆమె - "ఈ టిక్కెట్టు తీసుకొని మీ టిక్కెట్టు ఇస్తారా?"

ఆమె ప్రయత్నం నాకు అర్థమయింది. ప్రక్క ప్రక్క సీట్లను ఆమె కోరుకుంటోంది.

మరి ఆ రెండో వ్యక్తిని అడగలేదు, ఎందుకో?! - అదే అడిగాను.

"మీవి విండో సైడ్ వి. ప్లీజ్." చెప్పింది ఆమె.

మేము టిక్కెట్లు మార్చుకున్నాం.

ఆమె మళ్లీ 'థాంక్స్' చెప్పింది.

నేనూ హాలులోకి నడిచాను.

మళ్ళీ ఆమె నాకు చాలా రోజుల పిమ్మట కనిపించింది, పోస్ట్ ఆఫీసులో.

ఆమెను ఇట్టే పోల్చగలిగాను.

టెలిఫోన్ బిల్లు కట్టడానికి వచ్చింది.

నేను కౌంటర్ లో ఉన్నాను.

నన్ను చూస్తూనే పలకరింపుగా నవ్వింది ఆమె.

"మీ రిక్కడ జాబ్ చేస్తున్నారా?" అడిగింది ఆమె వెంటనే.

'ఉఁ' కొట్టాను.

ఆమె పని పూర్తికాగానే, 'థాంక్స్' చెప్పి, వెళ్లిపోయింది.

మళ్లీ ఆమె నాకు మరి కొద్ది రోజుల తర్వాత తారసపడింది. ఈసారి పార్కులో.

నేనే పలకరింపుగా నవ్వాను.

"హలో, నా పేరు తులసి. మీ పేరు?" - ఆమె అడిగింది సింపుల్ గా.

"నా పేరు స్నేహాంజలి." నేను చెప్పాను.

"మీరు ఎక్కడ ఉంటున్నారు?" తులసి అడిగింది.

నా అడ్రస్ చెప్పాను.

ఆమె అడ్రస్ నేనూ అడిగాను.

"ఇక్కడకు దగ్గరే" అంటూ తులసి తన అడ్రస్ చెప్పింది.

మేము నడుస్తున్నాం పార్క్ మధ్యకు.

"మీరు నాతో వచ్చేస్తున్నారు?" తులసి అంది, ఆగిపోయి.

మెల్లగా అడిగాను, "ఏమైనా ఇబ్బందా?"

"భలేవారే, రండి, అలా కూర్చుందాం" అంది తులసి, ఈజీగా.

ఓ చెట్టు క్రింద మేము ఎదురెదురుగా కూర్చున్నాం.

"మీది రేర్ వాయిస్. మీరు పాటలు పాడితే బాగుంటుంది. మీరు సంగీతం ..."

"నేర్చుకున్నాను" - తులసికి అడ్డుపడి చెప్పాను నేను.
"ఈజిట్, రియల్లీ మీ వాయిస్ లో కొత్తదనం ఏదో ధ్వనిస్తోంది." తులసి అంది, గమ్మత్తుగా.
చిన్నగా నవ్వేశాను. పిమ్మట లోకాభిరామాయణంలో పడ్డాం.

ఒక రోజు ఫోన్ చేసి చెప్పాను తులసికి - 'ఆఫీస్ లో ఓ కార్యక్రమంలో నేను పాడ బోతున్నాన'ని, ఆమెను 'రమ్మన'మని.
ఆమె ఆ ఫోన్ లోనే తన సంతోషాన్ని, అడ్వాన్స్డ అభినందనలు తెలియ చేసింది.

ఆ కార్యక్రమానికి వచ్చింది. నా పాటలు విని, నన్ను మెచ్చుకుంది. నన్ను తనింటికి ఆహ్వానించింది.

నేను, "అలాగే వస్తాను. వచ్చే ముందు ఫోన్ చేసి వస్తాను" అన్నాను.

ఆమె సరదాగా ఇంటికి వెళ్లిపోయింది.

ఒక ఆదివారం, వాళ్లింటికి వెళ్లాను.

తులసి తన వాళ్లు అందరకీ నన్ను పరిచయం చేసింది.

ఆమె ఇంటి ఇరుగు పొరుగు వారు అంతా వచ్చారు!

నా పాట వినడానికి అంతా కుతూహలం పడ్డారు.

నేను నవ్వేశాను, హోమ్లీగా.

అంతా వత్తిడి చెయ్యడంతో, రెండు కీర్తనలు, ఒక సినిమా పాట పాడాను.

అంతా నన్ను మెచ్చుకున్నారు. అభినందించారు.

గంటకు పైగా అక్కడ హ్యాపీగా కాలం గడిపి, తిరిగి ఇంటి మొహం పట్టాను.

కొన్ని రోజుల తర్వాత -

ఆ రోజు సెలవు దినం కావడంతో, ఆఫీస్ కు పోయే అవసరం లేదు. తులసి వాళ్లింటికి వెళ్లాను.

తులసిని చూసుకోవడానికి పెళ్లి వారు వచ్చి ఉన్నారు అక్కడ.

నేను వెంటనే తిరిగి ఇంటికి వచ్చేయాలనుకున్నాను. కానీ తులసి కోరిక మేరకు నేను ఉండిపోయాను.

పెళ్లి చూపుల కార్యక్రమం ముగిసింది.

పెళ్లి కొడుకు బాగానే ఉన్నాడు. మంచి ఉద్యోగం చేస్తున్నాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pellillu+Kathalu**

* * *